

## ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా..

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రచారం

5



## సంజయ్ ఒక్క గుడికైనా నిధులు తెచ్చాడా?

కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాక్

4

TELANGANA CAPITAL సంపుటి: 01 సంచిక: 17

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | శనివారం 27 ఏప్రిల్ 2024 | పేజీలు 5



## ఐఎన్‌సీ అంటే.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్

బ్రిటీషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్

బీజేపీ అంటే భారతీయ ఆత్మ

బీజేపీ వ్యవస్థాపకులు వాజ్‌పేయి, అద్వానీ

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆస్తుల్లో 55 శాతం గుంజుకోవడం ఖాయం

మానకొండూరు 'దళిత సమ్మేళనం'లో బండి సంజయ్

3

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్‌సీ అంటే 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్' అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటీషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. 'బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని.. పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడుంది?''అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని... మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే.. పేదలు సహా ఎవరు చనిపోయి నా... వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని హచ్చరించారు.. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంఛార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే... దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్‌ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానకొండూరులో నిర్వహించిన 'దళిత సమ్మేళనం'కు సంజయ్‌తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ తదితరులు హాజరయ్యారు.

# వెలిచాలను వ్యతిరేకిస్తున్న క్యాడర్?





అలిగిరెడ్డికి టికెట్ ఇవ్వకపోవడంపై రెడ్డిల పెదవి విరుపు

అకస్మాత్తుగా వచ్చి టికెట్ తీసుకోవడంపై అసంతృప్తి

ఇన్నాళ్లు ఎవరినీ పట్టించుకోలేదని ఆవేదన

ప్రజల్లో మొదలైన లోకల్.. నాన్ లోకల్ ఫీలింగ్..

కాంగ్రెస్ పార్టీకి దూరంగా రెడ్డి సామాజిక వర్గం..?

మెల్లమెల్లగా బీజేపీకి దగ్గరవుతున్నట్లుగా వినికిడి

పార్టీని దెబ్బతీసేలా అంతటా గ్రూపుల కొట్లాటలు

2

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

ఎన్నో అసంతృప్తులు.. మరెన్నో పైరవీల మధ్య టికెట్ సాధించిన వెలిచాల రాజేందర్ రావు పట్ల క్యాడర్ నిరుత్సాహంతో ఉన్నదా..? ఇన్నాళ్లో ఆయన అంటే ఎవరో కూడా తెలియకుండా.. ఏకంగా పార్టీ టికెట్ కేటాయించ డంపై వ్యతిరేక వస్తోందా..? మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేకున్నా టికెట్ ఇవ్వడాన్ని క్యాడర్ తట్టుకోవడం లేదా..? అసలు రాజేందర్ రావు అడ్రస్ ఎక్కడ అంటే కార్యకర్తలే చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారా..? జరుగుతున్న పరిణా మాలను చూస్తుంటే అవుననే సమాధానాలే వినిపిస్తు న్నాయి. మరోవైపు.. మొదటి నుంచి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి టికెట్ వస్తుందని భావించగా.. అధిష్టానం మొండి చేయి చూపడంతో ఆ సామాజికవర్గం వారు సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అందుకే.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ పార్టీని ఎంచుకున్నట్లు తెలిసింది. వీటికితోడు పార్టీలో గ్రూపుల కొట్లాటలు అలాగే సాగుతున్నా యి. వీటన్నింటి నేపథ్యంలో వెలిచాల రాజేందర్ రావు గెలుపు కష్టసాధ్యంగా మారినట్లుగా రాజకీయ వేత్తలు భావిస్తున్నారు.

### పార్టీలో గ్రూపు రాజకీయాలు

గ్రూపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ పెట్టింది పేరు అనేది అందరికీ తెలిసిందే. అందులోనూ కరీంనగర్ పార్టీలో అవి మరీ ఎక్కువగా ఉన్నాయి. ఒకరంటే ఒకరికి పడని విధంగా పాలన సాగుతోంది. కాంగ్రెస్ సిటీ కాంగ్రెస్‌కు, నియోజకవర్గ కాంగ్రెస్‌కు ఎంతో గ్యాప్ ఉంది. ఆ గ్యాప్ కాస్త మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిని ఓటమి వరకు తీసుకెళ్లింది. ఇంకా ఆ గొడవలు వారి మధ్య చల్లారనే లేదు. అవకాశం దొరికినప్పుడల్లా బలప్రదర్శన చేస్తూనే ఉన్నారు. ఇలా ఒక్క సిటీలోనే కాకుండా.. అటు గ్రామస్థాయిలోనూ ఈ గ్రూపులు కనిపిస్తున్నాయి. కొంతమంది కొత్తగా వచ్చిన నేతలకు, పాతతరం నేతలకు పడడం లేదని టాక్ నడుస్తోంది. కొంత మంది సీనిరయర్స్ మధ్య కూడా మనస్పర్థలు ఉన్నట్లు సమాచారం. అయితే.. ఈ గ్యాప్ ఇలాగే కొనసాగితే రేపు వెలిచాల గెలుపుపై తప్పకుండా ప్రభావం చూపే ప్రమాదం లేకపో లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ గొడవల వల్ల పోల్ మేనేజ్‌మెంట్ సైతం చేయలేకపోతున్నారని సమాచారం.

# వెలిచాలను వ్యతిరేకిస్తున్న క్యాడర్?

**అకస్మాత్తుగా వచ్చి టికెట్ తీసుకోవడంపై అసంతృప్తి**

**ఇప్పటికి ఎవరికి పరిచయం లేదని ఆవేదన**

**అలిగిరెడ్డికి టికెట్ ఇవ్వకపోవడంపై రెడ్డిల పెదవి విరుపు**

**కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఆ సామాజిక వర్గం..?**

**బీజేపీకి దగ్గరవుతున్నట్లుగా వినికిడి**

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

ఎన్నో అసంతృప్తులు.. మరెన్నో పైరవీల మధ్య టికెట్ సాధించిన వెలిచాల రాజేందర్ రావు పట్ల క్యాడర్ నిరుత్సాహంతో ఉన్నదా..? ఇన్నాళ్లో ఆయన అంటే ఎవరో కూడా తెలియకుండా.. ఏకంగా పార్టీ టికెట్ కేటాయించడంపై వ్యతిరేక వస్తోందా..? మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేకున్నా టికెట్ ఇవ్వడాన్ని క్యాడర్ తట్టుకోవడం లేదా..? అసలు రాజేందర్ రావు అడ్రస్ ఎక్కడ అంటే కార్యకర్తలే చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారా..? జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. మరోవైపు.. మొదటి నుంచి హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి టికెట్ వస్తుందని భావించగా.. అధిష్టానం మొండి చేయి చూపడంతో ఆ సామాజికవర్గం వారు సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. అందుకే.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ పార్టీని ఎంచుకున్నట్లు తెలిసింది. వీటికితోడు పార్టీలో గ్రూపుల కొట్లాటలు అలాగే సాగుతున్నాయి.



వీటన్నింటి నేపథ్యంలో వెలిచాల రాజేందర్ రావు గెలుపు కష్టసాధ్యంగా మారినట్లుగా రాజకీయ వేత్తలు భావిస్తున్నారు.

## అసంతృప్తిలో లోకల్ లీడర్స్

వెలిచాల రాజేందర్ రావు పేరు నిన్నామొన్నటి వరకు ఎవరికీ తెలియదు. ఎప్పుడో తెలంగాణ ఉద్యమం ప్రారంభం కాకముందు ఆయన ప్రజారాజ్యం పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేశారు. ఆ తరువాత బీఆర్ఎస్ పార్టీలో చేరినా.. అక్కడ పెద్దగా ప్రాధాన్యం లభించలేదు. దాంతో ఆయన పేరు కూడా ఎక్కడా పెద్దగా వినిపించలేదు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని గ్రామస్థాయిలోని కాంగ్రెస్ కార్యకర్తలకు సైతం ఆయనతో పెద్దగా సంబంధాలు లేవు. దాంతో ఇప్పుడు వారంతా అసంతృప్తితో ఉన్నారని టాక్. తెలియని వ్యక్తికి ఎంపీ టికెట్ ఇవ్వడంతో ఎలా గెలిపించుకునేది అని తలలు పట్టుకుంటున్నారని సమాచారం. గ్రామాల్లో కేవలం కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పడమే తప్పితే.. అభ్యర్థి పేరు చెప్పే పరిస్థితి లేదని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## పార్టీలో గ్రూపు రాజకీయాలు

గ్రూపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ పెట్టింది పేరు అనేది అందరికీ తెలిసిందే. అందులోనూ కరీంనగర్ పార్టీలో అవి మరీ ఎక్కువగా ఉన్నాయి. ఒకరంటే ఒకరికి పడని విధంగా పాలన సాగుతోంది. కాంగ్రెస్ సిటీ కాంగ్రెస్‌కు, నియోజకవర్గ కాంగ్రెస్‌కు ఎంతో గ్యాప్ ఉంది. ఆ గ్యాప్ కాస్త మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిని ఓటమి వరకు తీసుకెళ్లింది. ఇంకా ఆ గొడవలు వారి మధ్య చల్లారనే లేదు. అవకాశం దొరికినప్పుడల్లా బలప్రదర్శన చేస్తూనే ఉన్నారు. ఇలా ఒక్క సిటీలోనే కాకుండా.. అటు గ్రామస్థాయిలోనూ ఈ గ్రూపులు కనిపిస్తున్నాయి. కొంతమంది కొత్తగా వచ్చిన నేతలకు, పాతతరం నేతలకు పడడం లేదని టాక్ నడుస్తోంది. కొంత మంది సీనియర్స్ మధ్య కూడా మనస్పర్థలు ఉన్నట్లు సమాచారం. అయితే.. ఈ గ్యాప్ ఇలాగే కొనసాగితే రేపు వెలిచాల గెలుపుపై తప్పకుండా ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ గొడవల వల్ల పోల్ మేనేజ్‌మెంట్ సైతం చేయలేకపోతున్నారని సమాచారం.

## దూరంగా రెడ్డి సామాజిక వర్గం

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి ఈసారి కరీంనగర్ ఎంపీ టికెట్ ఇస్తున్నారని మొదటి నుంచి ప్రచారం నడిచింది. ఎందుకంటే.. గతంలో ఇక్కడ ఎంపీగా పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ ఈసారి హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ఆ సమయంలో ప్రవీణ్ రెడ్డికి అధిష్టానం నుంచి స్పష్టమైన హామీ లభించింది. ఆయనకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఎంపీ సీటు ఇస్తామని భరోసా ఇచ్చింది. కానీ.. మధ్యలో వెలిచాల రాజేందర్ రావు రంగంలోకి దిగారు. తనకు టికెట్ కేటాయించాలంటూ పట్టుబట్టారు. చివరి వరకు టికెట్ విషయంలో ఉత్కంఠ కొనసాగినా.. ఫైనల్‌గా వెలిచాలనే టికెట్ వరించింది. ఈ పరిణామంతో రెడ్డి సామాజిక వర్గం పూర్తిగా కోపంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల్లో మూకుమ్మడిగా బీజేపీ అభ్యర్థి సంజయ్‌కి మద్దతు తెలపాలని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. గురువారం సంజయ్ నామినేషన్ కార్యక్రమంలోనూ ఆ సామాజికవర్గం నేతలు పాల్గొన్నట్లుగా తెలుస్తోంది.

## వెలిచాలను కార్నర్ చేసిన సంజయ్

నామినేషన్ కార్యక్రమంలో భాగంగా.. తన ప్రచారంలోనూ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును కార్నర్ చేశారు. అసలు ఆయన లోకలా..? నాన్ లోకలా..? అంటూ ప్రశ్నించారు. రాజేందర్ రావు ఇల్లు ఎక్కడ ఉంది..? ఆయన ఇంటి అడ్రస్ ఎక్కడ..? ఇన్నాళ్లు కరీంనగర్‌ను పట్టించుకోని ఆయన.. ఇప్పుడు ఎందుకు వచ్చారు..? అంటూ ప్రశ్నించారు. కేవలం ఎన్నికల్లో టికెట్ తెచ్చుకొని.. ఇప్పుడు కరీంనగర్‌లోనే ఉంటానంటే ప్రజలెలా నమ్ముతారని ప్రశ్నలు సంధించారు. దాంతో అటు ప్రజల్లోనే ఈ అంశం చర్చకు దారితీసింది. కాంగ్రెస్ అభ్యర్థిని ఇప్పటివరకు చూడలేదే అన్నట్లుగా చర్చ మొదలైంది. దీంతో ఆయన పట్ల వ్యతిరేకత పవనాలు వీస్తున్నట్లు తెలిసింది. అటు బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ సైతం నాన్ లోకల్ కావడంతో.. ఇది కాస్త సంజయ్‌కి ప్లస్ అవుతుందని రాజకీయ వేత్తలు అంటున్నారు. సంజయ్‌కి ప్రారంభంలో కొంత నెగెటివ్ వచ్చినా.. ఇప్పుడు ఈ ఇద్దరు అభ్యర్థుల విషయంలో లోకల్.. నాన్ లోకల్ ఫీలింగ్ రావడంతో సంజయ్‌కి కలిసిరానున్నట్లు సమాచారం.





# బెజ్జంకి ఆలయ హుండీ లెక్కింపు




**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని శ్రీ లక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆలయ హుండీల లెక్కింపు చేపట్టారు. రూ.5,11,971 వచ్చాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి పీవీ శర్మ తెలిపారు. వీటిని బెజ్జంకిలోని యూనియన్ బ్యాంక్‌లో జమ చేసినట్లు స్పష్టం చేశారు. సిద్దిపేట డివిజనల్ పరిశీలకులు వి.రంగారావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరుగగా.. పోలీస్ సిబ్బంది, బెజ్జంకి గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవాసమితి మహిళా సభ్యులు, టెంపుల్ డెవలప్మెంట్ ఫోర్స్ సభ్యులు, ఆలయ ప్రధాన పూజారి శేశం మధుసూదనాచార్యులు, సునీత తదితరులు పాల్గొన్నారు. విదేశీ కరెన్సీ కాయిన్స్ హుండీలో కొందరు భక్తులు వేశారు. హుండీ లెక్కింపులో భాగంగా ఎవరో అజ్ఞాత భక్తుడు 2,000 రూపాయలు రెండింటిని వేయగా, స్వామివారికి వెండి కిరీటం, కోరమీసాలు, ఊయల, బంగారు పుస్తె మెట్టెలు సైతం వేశారు. వెండి, బంగారు ఆభరణాలు తిరిగి హుండీలోనే వేస్తున్నట్లు దేవాదాయ శాఖ సిద్దిపేట ఇన్స్పెక్టర్ రంగారావు తెలిపారు.

**స్వామివారి సన్నిధిలో మహిళల పారాయణం**

లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మహిళా సేవా సమితి సభ్యులు, ఏకరూప దుస్తులు ధరించి పారాయణం చేశారు. గోవింద నామాలు, విష్ణు పారాయణం, రామ భజనలు చేశారు.







# వీరాంజనేయ మహోత్సవాలు

**తెలంగాణ క్యాపిటల్, రామడుగు:** రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలో శ్రీ వీరాంజనేయ మహోత్సవాలు మూడు రోజుల నుండి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. చివరి రోజు శుక్రవారం స్వామి నవగ్రహ, ధ్వజ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అమీరి శెట్టి సుధాకర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి హరీష్, మాజీ సర్పంచ్ కోల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బిజెపి శక్తి కేంద్రాల ఇన్‌చార్జీల సమావేశం

**తెలంగాణ క్యాపిటల్, ఇల్లంతకుంట:** కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం ఇల్లంతకుంట మండల పార్టీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, వివిధ మోర్చాల అధ్యక్షుల పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో బూత్ స్థాయి నుండి ప్రచారం ముమ్మరం చేయాలని, సంజయ్ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్ కుమార్, మండల యువ మోర్చా అధ్యక్షుడు వజ్జ పెల్లి శ్రీకాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రోడ్ల మధుసూదన్ రెడ్డి, బిజెపి శక్తి కేంద్రాల ఇన్చార్జులు అనిల్ కుమార్, దేశెట్టి శ్రీనివాస్, గుంటి మహేష్, రవీందర్ రెడ్డి, అమ్ముల అశోక్, కోల సంతోష్ గౌడ్, సుదగోని శ్రీకాంత్, బత్తిని సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



TELANGANA CAPITAL
తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com

# ఐఎన్సీ అంటే.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్

### బ్రిటీషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్

### బీజేపీ అంటే భారతీయ ఆత్మ

### బీజేపీ వ్యవస్థాపకులు వాజ్‌పేయి, అద్వానీ

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆస్తుల్లో 55 శాతం గుంజుకోవడం ఖాయం

### మానకొండూరు 'దళిత సమ్మేళనం'లో బండి సంజయ్





**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్‌సీ అంటే 'ఇటలీ నేషనల్ కాంగ్రెస్' అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటీషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. 'బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని.. పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడుంది?''అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని... మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే.. పేదలు సహా ఎవరు చనిపోయినా... వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని హెచ్చరించారు.. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంఛార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే... దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్‌ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానకొండూరులో నిర్వహించిన 'దళిత సమ్మేళనం'కు సంజయ్‌తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. '57 ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీ ఏనాడూ దళితుల అభ్యున్నతికి పనిచేయలేదు. అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్. పార్లమెంట్ లో దళితుల హక్కులపై మాట్లాడుతున్న అంబేద్కర్ ను అడ్డుకున్న వ్యక్తి జవహర్ లాల్ నెహ్రూ. రాజీనామా చేసి బయటకు వచ్చి పోటీ చేస్తే అనేక కుట్రలు చేసి అంబేద్కర్‌ను ఓడించి దారుణంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ మరణిస్తే ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయి తరలించి అవమానించిన పార్టీ కాంగ్రెస్. ఎన్నికలప్పుడే తప్ప ఏనాడూ దళితులను పట్టించుకోని మోసపూరిత పార్టీ కాంగ్రెస్' అని విమర్శించారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కేసీఆర్ దళితులను మోసం చేశారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ అనిచ రాజ్యాంగాన్ని మారుస్తామని ఏ ఫాల్తుగాడు అన్నా సహించేది లేదని అన్నారు. బీజేపీ ఏనాడూ హామీ ఇవ్వకపోయినా దళితుడు రామ్ నాథ్ కోవింద్‌ను, గిరిజన ఆదివాసీ పేద మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే అని అన్నారు. గుండెనిండా తెలంగాణ ప్రజలే ఉన్నరని కేసీఆర్ చెప్పడానికి సిగ్గుండాలని అన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెట్టినవ్. ఉద్యోగాలడితే నిరుద్యోగులపై లాఠీ ఛార్జీ చేయించి జైల్లో పెట్టించినవ్. పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగులను రోడ్డున పడేసినవ్. రైతులు వడ్ల కల్లాలపై గుండె పగిలి చస్తుంటే కనికరించని కఠినాత్ముడివి. వానలతో పంట నష్టపోతే పైసా చేయని దుర్మార్గుడివి. మద్యాన్ని ఏరులై పారించి మహిళల పుస్తెల తాడు తెంచిన నీచుడివి... నువ్వు తెలంగాణ ఆత్మవా?... తెలంగాణకు పట్టిన శనివి. అందుకే కర్రు కాల్చి వాత పెట్టినా నీకు సిగ్గు రాలేదు. కాళోజీ చెప్పినట్లుగా పరాయోడు మోసం చేస్తే పొలిమేరదాకా తరిమికొట్టమన్నడు.. సొంతోడు మోసం చేస్తే పాతపెట్టమన్నడు కదా. తెలంగాణను దోచుకున్న ఆంధ్రా పాలకులను తరిమికొట్టి పొలిమేర దాటించినం. ఇగ బీఆర్ఎస్ ను పాతరేసే టైమొచ్చింది. జూన్ నెల 4న ఆ పార్టీని గొయ్యి తీసి వెయ్యి అడుగుల లోతున పాతరేసేందుకు 4 కోట్ల తెలంగాణ ప్రజలు సిద్ధమైనరు అని అన్నారు.

దయచేసి కరీంనగర్ నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడైనా మీ వద్దకు వచ్చారా? మీ కోసం ఎన్నడైనా పోరాడారా? నేను ప్రజల కోసం చేసిన పోరాటాలేమిటో... వాళ్లు చేసిన పోరాటాలేమిటో బేరీజు వేయండి. ఎవరికి ఓటేస్తే మీ ఓటుకు విలువ ఉంటుందో వారికే ఓటేయండి.. నన్ను ఓడించేందుకు ఇద్దరు పార్టీలు ఒక్కటైనయ్. కేసీఆర్ కూడా 5 రోజులు కరీంనగర్ కు వచ్చి నన్ను ఓడగొట్టడానికి కుట్ర చేస్తున్నరు. కేసీఆర్ ప్రెస్ మీట్ లో మాట్లాడితే జబర్దస్త్ కంటే ఫుల్ కామెడీగా ఉంటుందని జనం చేస్తున్నరు. అట్లాంటోడి మాటలు నమ్మితే మళ్లీ మోస పోతారు జాగ్రత్త' అని కోరారు. ఎస్.కుమార్ మాట్లాడుతూ.. అంబేద్కర్ సిద్ధాంతాలను బీజేపీ మినహా ఇతర పార్టీలేవీ అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలన్నీ దళితులను ఓటు బ్యాంకుగానే చూశాయన్నారు.

### బీజేపీలో చేరిక

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఆయా పార్టీల కార్యకర్తలే ఓటేసే పరిస్థితి లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఉదయం మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం జంగపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గీకురు లత ఆధ్వర్యంలో పలువురు యువకులు బండి సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో గీకురు అంజయ్య, బొజ్జ రవీందర్ , జిర్ర ఆంజనేయులు, బొజ్జ రవి, బొజ్జ రవి, బొజ్జ మహేందర్, శ్రీనివాస్, వెంకటేశం, శ్రీనివాస్, చొక్కాల అమర్, చొక్కాల అనిల్, కోతి అనిల్, కోతి ఆంజనేయులు, రేవోజు లక్ష్మీనారాయణ తదితరులున్నారు. అనంతరం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలానికి చెందిన యూత్ అసోసియేషన్ నాయకులు అరుణ్, అశోక్, అంజి, అజయ్, దినేశ్, మహేశ్ సహా 20 మందికిపైగా యువకులు బీజేపీలో చేరారు. అట్లాగే కుమ్మరి సంఘానికి చెందిన రాజయ్య, రాజేశం, లింగయ్య, హనుమంతు, లచ్చయ్య, ధర్మయ్యసహా 25 మంది నాయకులతోపాటు కురుమ సంఘానికి చెందిన ఈ.రాజు, పెద్ద రాజమల్లు, చిన రాజమల్లు, మనోజ్, లచ్చయ్య, రాజయ్య సహా 20 మంది నాయకులు చేరారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు చేయూత

**తెలంగాణ క్యాపిటల్, రామడుగు:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన ఏగోలపు మల్లేశంభారతమ్మ దంపతులకు ఇదే గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు 12,500 ఆర్థిక సహాయాన్ని బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బాధితులు డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారని సహాయం చేసే వాళ్ళు 9676256354 నెంబర్ కి గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపగలరని స్వచ్ఛంద సంస్థ వారు కోరారు.అలాగే బాధితులకు నేచర్ యూత్ క్లబ్ సభ్యులు అందరూ దాతల సహాయం కోరగా ఆసుపత్రి ఖర్చులకు కొంత సొమ్ము జమ అయినట్లుగా గ్రామస్తులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దాసరి కనకయ్య, ప్రధాన కార్యదర్శి దాసరి రవి శాస్త్రి, గౌరవ అధ్యక్షులు హనుమంత రెడ్డి, నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పరుశురాం గౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

**తెలంగాణ క్యాపిటల్, వేములవాడ:** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ, కోనరావుపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. శిక్షణ శిబిరాలకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని ఆసక్తి కలిగిన 14 ఏళ్ళు పైబడిన బాల, బాలికలు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్, కోనరావుపేట స్టేషన్ లో 29వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 1 నుంచి నెల రోజుల పాటు ఉదయం 6 నుండి 8 గంటల వరకు ఉచితంగా క్రీడలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## సంజయ్ లోకలా? నాన్ లోకలా?..



### బిఆర్ఎస్‌తో కుమ్మక్కై దీక్ష డ్రామాలు చేసిండు

### సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** ఎంపీగా గెలిచిన తరువాత ఐదేళ్లు ప్రజలకు కనిపించకుండా పోయిన బండి సంజయ్ కుమార్ లోకలా..? నాన్ లోకలా..? తేల్చుకోవాలని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సూచించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఎంపీ ల్యాండ్స్ నిధులు కూడా ఖర్చు చేయని అసమర్థ ఎంపీ ఎవరైనా ఉన్నారంటే అది బండి సంజయ్ కుమారే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేశారని, గతంలో ఎంపీగా కరీంనగర్ నుండి పోటీ చేశారని తెలిపారు. నిరంతరం అందుబాటులో ఉండి పనిచేయాలనే చిత్తశుద్ధితో పోటీ చేస్తున్నారని పేర్కొన్నారు. గురువులకు పంగనామాలు పెట్టిన చరిత్ర ఉన్న సంజయ్ కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తెలంగాణ అధ్యక్షుడిగా ఉండి కూడా ఎటువంటి అభివృద్ధి నిధులు తీసుకు రాలేనోడు వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి చేస్తానంటే ఎవరు నమ్ముతారని ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు తీసుకువచ్చినవి పాస్‌పోర్ట్ ఆఫీస్, మాతా శిశు హాస్పిటల్, కేంద్రీయ విద్యాలయాలు ఇలా ఎన్నో ఉన్నాయని చెప్పారు. సంజయ్ హయాంలో వచ్చినవి ఒక్కటన్నా చెప్పగలవా అని నిలదీశారు. సమావేశంలో ఎండి తాజ్, శ్రవణ్ నాయక్, దండి రవీందర్, బత్తిని చంద్రయ్య, ఎండి చాంద్, షబానా మహమ్మద్, ఊరడి లత, దన్న సింగ్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, తిరుమల, హసీనా, శిల్ప, పెద్దిగారి తిరుపతి, జనగామ సతీష్ రావు, బొబ్బిలి విక్టరీ, కుర్ర పోచయ్య, మెతుకు కాంతయ్య, గొర్రె శివ, షాహిన్నా, గన్ను మహేందర్ రెడ్డి, కంపల్లి కీర్తి కుమార్, యనమల మంజుల, ఆసిఫ్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు

తెలంగాణ క్యాపిటల్, వేములవాడ: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ, కోనరావుపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. శిక్షణ శిబిరాలకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని ఆసక్తి కలిగిన 14 ఏళ్ళు పైబడిన బాల, బాలికలు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్, కోనరావుపేట స్టేషన్ లో 29వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మే 1 నుంచి నెల రోజుల పాటు ఉదయం 6 నుండి 8 గంటల వరకు ఉచితంగా క్రీడలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# సంజయ్ ఒక్క గుడికైనా నిధులు తెచ్చాడా?

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**

**అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి మార్నింగ్ వాక్**






**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ టౌన్:** దేశంలో బీజేపీ మతరాజకీయాలు చేస్తూ ప్రజల మనోభావాలతో ఆడుకుంటోందని, పదేళ్ళలో చేసిన అభివృద్ధి చెప్పలేకనే బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్ల రాజకీయం చేస్తోందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాల బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్‌కు ఐదు కొత్తల పని చేయలేదని.. వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న గుడికి ఒక్కపైసా అయినా తెచ్చాడా అని ప్రశ్నించారు. ఒక్క నవోదయ పాఠశాల.. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఎందుకు తీసుకు రాలేదని అన్నారు. బండి సంజయ్ అసమర్థతతో కరీంనగర్‌కు రావాల్సిన ట్రిబుల్ ఐటీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందన్నారు. బండి సంజయ్ త్వరలోనే సన్యాసం పుచ్చుకునే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఇక ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ళలో ఏం ఎలగబెట్టలేదని.. చేసిందేమీ లేదు కాబట్టి ప్రజలను గారడీ చేసేందుకు మోడీ మళ్లీ సిద్ధమయ్యారని.. స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి ప్రజలకు 15 లక్షలు ఇస్తామన్నారు ఎక్కడ ఇచ్చారని నిలదీశారు. ప్రజలకు మార్పు చూపిస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని.. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని నూట యాభై రోజులైనా అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, అయిలేందర్ యాదవ్, నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం, రవినాయక్, కెమసారం తిరుపతి, జీఎస్ ఆనంద్, గూడెల్లి రాజ్ కుమార్, అంజియాదవ్, దూలం సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేసి గోసపడొద్దు.. బీజేపీకి ఓటేసి మోసపోవద్దు**

**తెలంగాణ క్యాపిటల్, గన్నేరువరం:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పార్లమెంట్ లో కొట్లాడి కరీంనగర్ కు స్కిల్ డెవలప్ సెంటర్ తీసుకొస్తానని, కాంగ్రెస్ కు ఓటేసి గోసపడొద్దని...బీజేపీ కి ఓటేసి మోసపోవద్దని కాంగ్రెస్, బీజేపీ మాయలో పడితే ప్రజల బ్రతుకులు ఆగమైతరని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్లలో బండి సంజయ్ ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని.. మతరాజకీయాలు చేస్తూ బండి సంజయ్ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని.. బండి సంజయ్ కి అభివృద్ధి చేయడం చేతగాక పూటకో మాట...రోజుకో వేషం వేస్తున్నాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ మాట్లాడుతూ.. ఎద్దు ఏడిసిన ఎవుసం నిలువదని, రైతు ఏడిసిన రాజ్యం నిలువదని, రైతుల కళ్ళలో కన్నీళ్లు కాదు.. చిరునవ్వులు చూడాలనే లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమ, జడ్పీటీసీ రవిందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, వైస్ ఎంపీపీ స్వప్న సుధాకర్, రెడ్డవేని తిరుపతి,గడ్డం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## హ్యాండ్‌బాల్ ప్రీమియర్ లీగ్‌లో కరీంనగర్‌కు మొదటి స్థానం

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** మంచిర్యాల జిల్లా నస్పూర్‌లో ఈనెల 24 నుండి 26 వరకు తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ హాయి ఆధ్వర్యంలో ఫస్ట్ తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్ జరిగింది. సీనియర్ విభాగంలో కరీంనగర్ జిల్లా మహిళల జట్టు మొదటి స్థానం సాధించిందని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా బాధ్యులు, జిట్టవేణి శ్రీనువాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరి ఎంపిక పట్ల కరీంనగర్ జిల్లా పేట అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్, యునిస్ పాషా, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, జనార్దన్ రెడ్డి, అసోసియేషన్ సంఘ బాధ్యులు కలిగేటి శ్రీనివాస్, జేట్టుపల్లి అశోక్, రాజ్ కుమార్, హన్మండ్ల భాస్కర్, వడ్లూరి రాజేందర్, అయితర వేణి శ్రీనివాస్, అనుప్ రెడ్డి, వీర్ పాల్ రెడ్డి అభినందించారు.

## పక్కాగా సెకండ్ ర్యాండమైజేషన్

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది సెకండ్ ర్యాండమైజేషన్ పక్కాగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలింగ్ సిబ్బంది సెకండ్ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా నిర్వహించారు. ఈ ప్రక్రియను కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ కటారియా పర్యవేక్షించారు. సాఫ్ట్వేర్ పనితీరు.. పోలింగ్ సిబ్బంది అలాట్మెంట్ వివరాలను టెక్నికల్ మేనేజర్ ను పరిశీలకులు అడిగి తెలుసుకున్నారు. ఎంత మందిని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కేటాయించారు.. అని వివరంగా తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా పోలింగ్ సిబ్బందిని సెకండ్ రాండమైజేషన్ ద్వారా అలాట్ చేశామని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఓపీఓ లను మొత్తం 5066 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అలాట్ చేశామని చెప్పారు. వీరికి ఎన్నికల విధులపై శిక్షణ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధ్యత యుతంగా అధికారులు విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, కరీంనగర్, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, పూజారి గౌతమి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ పవన్ కుమార్, సీపీఓ కొమురయ్య, డీఐఓ శివరాములుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



## ప్రవీణ్ రెడ్డితో వెలిచాల భేటీ

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ ప్రవీణ్ రెడ్డిని వారి స్వగ్రామం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మర్యాదపూర్వక భేటీ అయ్యారు. అందరం కలిసి పనిచేద్దామని, సహకారం కావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ప్రవీణ్ రెడ్డి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.

## లంక శేఖర్‌పై రౌడీ షీట్ ఓపెన్




**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ విద్యారణ్యపురికి చెందిన లంక శేఖర్‌పై శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఓపెన్ చేసినట్లు ఇన్స్పెక్టర్ ఏ.ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల వరుస నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలుగజేస్తూ బెదిరింపులకు గురిచేసి భూ ఆక్రమణలకు పాల్పడుతున్నాడని అతని కదలికలపై నిఘా పెట్టారు. ఇప్పటివరకు శేఖర్ నాలుగు కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్నాడని తెలిపారు.

## సమన్వయ కమిటీ సభ్యుల మీటింగ్

**తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్:** కరీంనగర్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించేందుకు పిసిసి ఆదేశాల మేరకు నియమించిన సమన్వయ కమిటీ సభ్యులు శుక్రవారం రాజేందర్ రావు నివాసంలో మొదటిసారి సమావేశమయ్యారు. ప్రచార నిర్వహణలో అనుసరించవలసిన వ్యూహంపై చర్చించారు. ఈ సమావేశంలో సమన్వయకర్త వైద్యుల అంజన్ కుమార్‌తోపాటు కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, కోడూరి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నడిపెల్లి అశోక్ రావు, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, సయ్యద్ వాజుద్దీన్, మహమ్మద్ ఆరిఫ్ పాల్గొన్నారు.







# ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా..

## మీ ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయ్యా

### చిగురుమామిడి మండలంలోనే నాకు అత్యధిక మెజార్టీ

### హుస్నాబాద్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ఎన్నికల ప్రచారం





**(తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి)**
'మీ ఆశీర్వాదంతో హుస్నాబాద్ ఎమ్మెల్యే అయ్యాను. మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటా. నేను పోటీ చేసినప్పుడు ఈ నియోజకవర్గంలో 7 మండలాలు ఉంటే చిగురుమామిడి మండలం నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చింది. ఇప్పుడు కూడా ఈ మండలం అలాంటి మెజారిటీ అందించాలి. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా మే 13న జరిగే ఎన్నికల్లో వెలిచల రాజేందర్‌ను గెలిపించండి' అని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం చిగురుమామిడిలో నిర్వహించిన రోడ్ షోల్ మంత్రి మాట్లాడారు. కాంగ్రెస్ వచ్చిన తరువాత ఏం చేసిందన్న దానిపై ధైర్యంగా బిఆర్ఎస్, బీజేపీ నేతలు వస్తే చెప్పండి అని సూచించారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం. 500కి గ్యాస్ అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం. నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేస్తున్నాం. ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం' అని అన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్‌కు పాస్‌పోర్ట్, ఎఫ్ఎం రేడియో స్టేషన్, కేంద్రీయ విద్యాలయాలు, మాతాశిశు హాస్పిటల్, రోడ్లు తెచ్చానని చెప్పారు. వినోద్ కుమార్, సంజయ్ ఎంపిగా ఉండి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము టెంపుల్స్‌కి వ్యతిరేకం కాదు.. తమకు కావాల్సింది కూడు, గూడు, గుడ్డ అని అన్నారు. ఆలోచన లేని ఎంపిని గెలిపించామన్నారు. ప్రధానమంత్రికి సిగ్గు ఉండి మాట్లాడుతున్నారా...? కాంగ్రెస్ వస్తే సంపద అంతా ముస్లింలకు దోచిపెడుతుంది అంటున్నాడని, నువ్వు అదానీ, అంబానికి అంతా దోచి పెడుతున్నావ్ కదా అని నిలదీశారు. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి అని, మచ్చలేని జగపతి రావు కుమారుడు అని చెప్పారు. కోహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదంతో మీ ముందుకొచ్చానని, గతంలో ఎంపీగా పనిచేసిన పొన్నం అడుగుజాడల్లోనే పనిచేసి, కరీంనగర్‌ను కోహినూరులా మారుస్తానని హామీ ఇచ్చారు. పదేళ్లపాటు ప్రజలను అరిగోస పెట్టిన బిజెపిని పాతాళానికి తొక్కేద్దామని పిలుపునిచ్చారు.

# సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న సంజయ్

**తెలంగాణ క్యాపిటల్, హుజూరాబాద్:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం హుజూరాబాద్ నియోజకవర్గంలోని కమలాపూ ర్లో సీతారామ చంద్రస్వామి రథోత్సవంలో పా ల్గొన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రావు పద్మలతో కలిసి కమలాపూర్ విచ్చేసిన బండి సంజయ్ కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. సీతారామచంద్ర స్వామి ఆలయంలో బండి సంజయ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారుల ఆశీర్వచనాలు అందుకున్న బండి సంజయ్ ను కలిసేందుకు స్థానికులు పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు. ఆయనతో కలిసి సెల్ఫీలు దిగారు. వారందరికీ అభివాదం చేస్తూ బండి సంజయ్ తిరిగి కరీంనగర్ పయనమయ్యారు.





**శ్రీలంక అమ్మాయితో జగిత్యాల జిల్లాకు చెందిన మెట్పల్లి మండల్ మేడిపల్లి గ్రామానికి చెందిన జోరిగే అశోక్‌తో శుక్రవారం వివాహం జరిగినది**

# పొత్తు ధర్మాన్ని పాటించడం అంటే ఇదేనా..?

### మంత్రి మాటలకు ఆచరణకు సంబంధం ఉండదు..

### హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భం లేదు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె స్వామి



**తెలంగాణ క్యాపిటల్, చిగురుమామిడి:** దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగంగా సిపిఐ పార్టీతో పొత్తు పెట్టుకున్నా విషయం దేశ ప్రజలందరికీ తెలిసినప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గం వచ్చేసరికి సిపిఐ పార్టీ ఓట్లు వేసుకోవడం మాత్రం వినియోగించుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ నేటికీ నియోజకవర్గంలోని ఏ ఒక్క సీపీఐ కార్యకర్తతో మాట్లాడిన సందర్భాలు లేవని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి అన్నారు.శుక్రవారం లంబాడిపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కమ్యూనిస్టు పార్టీ ఓట్ల తోని గెలిచి అవసరం తీరాక తమ పార్టీ కార్యకర్తలనుగాని నాయకులనుగాని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విధానం ఓడ్డు ఎక్కదాకా ఓడ మల్లప్ప ఒడ్డు దిగానక బోడమల్లప్ప అనే సామెత లాగా రాష్ట్ర మంత్రి విధానముందని విమర్శించారు.అభివృద్ధి విషయంలో గాని కార్యకర్తల సమస్యల విషయంలోగాని ఇప్పటివరకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఎక్కడ కూడా తమ పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి చర్చించిన సందర్భం లేకపోవడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో దేశంలో ఇండియా కూటమిగా ఏర్పడి కేంద్రంలో అధికారంలో రావాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గ వచ్చేసరికి కమ్యూనిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను అగౌరవపరిచే విధంగా వ్యవహరించడం, తమకు ఎలాంటి ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలకు పట్ల సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేదో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవలంబించినట్లయితే పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎలా గెలిచేవాడని విమర్శించారు. కేవలం కమ్యూనిస్టులు ఓట్ల తోటే ఎమ్మెల్యేగా గెలిచి నేడు మంత్రిగా చలామని అవుతున్న పొన్నం ప్రభాకర్ కమ్యూనిస్టుల విస్మరిస్తే ఎన్నికల్లోనైనా, ఇతర కార్యక్రమాలలోనైన తగిన గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు.కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయానికి, తమ పార్టీ నిర్ణయానికి తీసుకున్న ఆయా పార్టీల ఉమ్మడి నిర్ణయాలు కట్టుబడిన తమను పట్టించుకోకుండా నియంతల వ్యవహరిస్తున్న పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ నియోజకవర్గంలో తగిన బుద్ధి చెప్పడానికి కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తు చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడా శ్రీధర్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.